## టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన మండల నాయకులు



**నవాబుపేట నవంబర్ 3, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం మండల సీనియర్ నాయకులు చిట్టెపు మల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రావుగారి వెం కట్‌రెడ్డి, వికారాబాద్ సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి తదితరులు మార్యదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. పార్టీకోసం, అభివృద్ధికో సం వారు చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను హర్హులకు చేరవేయడంలో క్షేత్రస్థాయి నాకులే కీలకమని ఈ నేపథ్యంలో నాయకులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించినట్లు మండల నాయకులు తెలుపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఉత్తమ కోర్టు కానిస్టేబుల్‌గా అవినాష్



**తలకొండలపల్లి, నవంబరు 3, ప్రభాతవార్త :** తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన అవినాష్ కుమార్ 2024 సంవత్సరానికి గానూ ఉత్తమ కోర్టు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు సైబరాబా ద్ కమిషనరేట్లో శనివారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ సిపి అవినాష్ మంహంతి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2011 బా ్యచ్‌కు చెందిన అవినాష్ గత మూడు ఏళ్లుగా తలకొండపల్లి పోలీ స్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన రెండు మర్డర్ కేసుల్లో మరి యు ఒకటి వరకట్నం హత్య కేసులో నిందితులకు జీవితకాలం శిక్ష పడేలా తన వంతు కృషి చేసిన అవినాష్ కుమార్ సేవలనుగుర్తించి ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందించారు.

# చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు..?

**పచ్చజెండా పోయింది..**
**ఎర్రజెండా మిగిలింది**
**బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో**
**రూ.95 కోట్లతో శ్రీకారం**
**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక**
**రూ.190 కోట్లతో అంచనాలు**
**అర్థాంతరంగా ఆగిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం**



చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్

**షాద్‌నగర్, నవంబరు 02 ప్రభాతవార్త :** అదిగదిగో.. చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలయ్యాయి.. హమ్మయ్య ఇక ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం సజావుగా సాగుతోంది అనుకున్నారు జనాలు. కానీ చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణంపై కిరికిరి మొదలై మళ్ళీ సమస్య మొదటికి వచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.95 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ప్రారంభించగా ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో నిర్మాణ పనులకు గ్రహణం మొదలయ్యింది. చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పచ్చజెండా ఊపిన చోటే ఎర్ర జెం డా పాతుకుంది. ఫలితంగా అర్థాంతరంగా చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక 2014లో శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వై.అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆనాటి నుండి ఆయన పాలించిన రెండు పర్యాయాలు చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అప్పట్లో పార్టీ వర్గాలు, ప్రజలు డిమాండ్ పెట్టారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించిన అప్పటి ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు రాష్ట్ర మం త్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.95 కోట్లతో శంకుస్థాపన పనులు చేపట్టి ఎన్నికలకు ముందే పనులకు శ్రీకారం చుట్టారు.

### డిజైన్ వివాదం

అప్పటి వరకు రూ.95 కోట్లతో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం పనులు చకచకా ప్రారంభం కాగానే అప్పటి ప్రతిపక్ష పార్టీ నేతగా ఉన్న వీర్లపల్లి శంకర్ వంతెన నిర్మాణం డిజైన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్తూరు, కేశంపేట మండలాల వైపు వై జంక్షన్ తరహా డిజైన్ కాకుండా ఒకేవైపు వంతెన ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాదు ఇండ్ల మధ్య నుండి అండర్ గ్రౌండ్ పనులు చేపట్టకుండా ఒకేసారి వై జంక్షన్ వంతెన ఏర్పాటు చేస్తే సుగమంగా ఉంటుందని ప్రజల తరఫున వాదించడంతో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై అసంతృప్తి మేఘాలు అప్పట్లో కమ్ముకున్నాయి. అయినప్పటికీ రూ.95 కోట్లతో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా పనులను ప్రారంభిం చేసింది.

### ఇక్కడ మొదలైంది

రూ.95 కోట్లతో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతుండగానే అసెంబ్లీ ఎన్నికలు జరిగి వై. అంజయ్య యాదవ్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఓడిపోయారు. ఆయన స్థానంలో గెలుపొందిన కాంగ్రెస్ నాయకుడు వీర్లపల్లి శంకర్ రాకతో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయని స్థానికులు అంటున్నారు. స్థానికుల, బాధితుల, ఇతర గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు కొత్త డిజైన్‌తో చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.190 కోట్లతో వై జంక్షన్ తరహాలో బ్రిడ్జి నిర్మించేందుకు ప్రణాళిక చేపట్టారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలోచనకు అనుగుణంగా కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 190 కోట్లు కేటాయించి పనులు త్వరలోనే ప్రారంభిస్తున్నామని మహబూబ్‌నగర్ పర్యటనకు వెళ్తూ షాద్‌నగర్‌లో మీడియాతో స్పష్టం చేశారు. అప్పట్లో 15 రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయని చెప్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాటలకు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఇక ఈ సమస్య తీరిందని భావించారు. అయితే గత జులైలో వచ్చిన ఈ ప్రకటన తర్వాత నవంబర్ నెల రావడంతో ఈ నిర్మాణాల ఊసెత్తకపోవడంతో ఈ పనులకు మోక్షం ఎప్పుడని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య వ్యవహారం ఇలా ఉంటే ఇక కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పలుమార్లు స్థానిక నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, తదితరులు అనేక పర్యాయాలు వినతిపత్రాలు సమర్పించారు. అయితే సమస్య పరిష్కారానికి మాత్రం నోచుకోలేదు. ఇటీవలే కేంద్ర మంత్రి కిష న్‌రెడ్డి కూ డా రైల్వే జీఎంతో కూడా ఈ విషయంపై మాట్లాడారు. అయినప్పటికీ సమస్య స్తబ్దుగానే ఉంది.



అసంపూర్తిగా నిర్మించిన పిల్లర్‌తో రాకపోకలకు ఇబ్బంది



సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఎడిఈ అశోక్‌రావుకు అందజేసిన తుర్కపల్లి రైతు నాయకులు,మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు, రైతులు

## ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

### విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి : ఎడిఈ

**శామీర్‌పేట, నవంబరు 3, ప్రభాతవార్త**

విద్యుత్ సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని, సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకరావాలని శామీర్‌పేట విద్యుత్ ఎడిఈ అశోక్‌రావు సూచించారు. ఆదివారం శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ సబ్‌స్టేషన్ ఎడిఈ ఆఫీస్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరిగింది. దీనిలో పలు గ్రామాల నుంచి వచ్చిన విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులను, ఫిర్యాదులను ఎడిఈ అశోక్‌రావు స్వీకరించారు. ఈ సందర్భంగ శామీర్‌పేట విద్యుత్ ఎడిఈ అశోక్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి ఏటా విద్యుత్ వినియోగదారుల దినోత్సవంను జరుపుకోవటం వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవటానికి అవకాశం కల్పిస్తుందన్నారు. విద్యుత్ బిల్లులు, విద్యుత్ లైన్స్‌కు సంబంధించి, మరి కొన్నింటిపై ధరఖాస్తులు,ఫిర్యాదులు అందినట్లు వాటిని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని ఎడిఈ అశోక్‌రావు పేర్కొన్నారు. తుర్కపల్లి గ్రామ రైతు నాయకులు రాష్ట్ర టిపిసిసి కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఊరడి వెంకటేశ, పలువురు నాయకులు,వినియోగదారులు, పలు గ్రామాల వారు విచ్చేసి ఫిర్యాదులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట విద్యుత్ సెక్షన్ ఎఇ రాఘవేందర్‌రావు, అలియాబాద్ విద్యుత్ పెక్షన్ ఎఇ వెంకట నారాయణ, సబ్‌ఇంజనీర్లు శ్రీధర్, దినకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థన చేస్తున్న బిషప్‌లు

## 12 నుంచి మెథడిస్టు క్రిస్టియన్ జాతర

### భారీ బందోబస్తుతో జాతర ఉత్సవాలు
### ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు

**ధారూర్, నవంబరు 3, ప్రభాతవార్త;** ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్, దోర్నాల్ గ్రామాల మధ్యకాగ్నానది ఒడ్డున ఉన్న మెథడిస్టు చర్చి 101 పూర్తి చేసుకొని 102వ సంవత్సరంలో అడుగు పెట్టింది. ఇందుకోసం అధికారులు నిర్వహకులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా దక్షిణాది రాష్ట్రాల నుంచి కుడా క్రైస్తవులు, భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు చెల్లించుకుంటారు. ఇక్కడ కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఈ ఉత్సవాలను పురస్కరించుకోని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్ళను నడుపనున్నది మెథడిస్టు పేరున ఉన్న క్రైస్తవులు వికారాబాద్ పేరున కమిటీని ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా బిషప్‌ల పర్యవేక్షణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తారు. జాతర ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, ఫ్లడ్‌లైట్లు, చెత్తాకుండీలు, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు,

### మెథడిస్టు క్రిస్టియన్ జాతర చరిత్ర

ఇక్కడ జాతర నిర్వహించడం వెనుక విశేషంగా ఇద్దరి కృషి ఉంది. 1921లో గుల్బార్గా నుంచి రైలులో రెవరెన్ సీమండ్స్, అతని మిత్రుడు జేటీ సీమాండ్లు హైదరాబాద్ బయలు దురారు. ధారూర్ స్టేషన్‌లో సాంకేతిక కారణలతో రైలు 3, గంటల పాటు అగడంతో వారిద్దరూ రైలు నుంచి దిగి కాగ్నానది సమీపంలోని స్థలంలో ఏసుక్రిస్తు ప్రార్థన చేశారు. తమ కోరిక నెరవేరితే ఈ స్థలంలో ఏటా ఉత్సవాలు నిర్వహించాలని వారు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్ వెళ్లగానే వారి కోరిక నెరవేరడంతో వారు ప్రార్థించిన స్థలంలో ఇప్పచెట్టు కింద ఏసుక్రిస్తు శిలువను స్థాపించి ఉత్సవాలను శ్రీకారం చుట్టారు. జాతరకు వచ్చిన ప్రతి భక్తుడు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హుండీలల్లో బంగారం వెండితో పాటు నగదును కుడా దానంగా వేస్తారు. ఏసుక్రిస్తు పేరుతో చాలా మంది మేకలు కోళ్ళు, కోడిగుడ్లు, అవులు, దానంగా నిర్వహకులకు అందిస్తారు.



జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏసుక్రిస్తు శిలువ

## శబరికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర

**దౌల్తాబాద్,నవంబర్ 03 ప్రభాతవార్త;** దౌల్తాబాద్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలైలోని అయ్యప్పస్వామి దర్శనంకోసం మహా పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. గ్రామానికి చెందిన గుడిపిల్ల ఆశప్ప,జోగు అంజిలప్పలు అయ్యప్ప మాలలు ధరించి గ్రామంలో ఉన్నటువంటి దేవాలయం నుంచి శబరిమలైకు మహా పాదయాత్రగా బయల్దేరారు.జనవరి 8 వరకు శబరిమలై చేరుకుంటామని స్వాములు తెలిపారు.

# ఆర్‌ఒబి పూర్తి చేయాలని జెఎసి ఆందోళన




ఘట్‌కేసర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు ఆపకుండా పూర్తి చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో అఖిలనాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. వంతెన నిర్మాణ కార్యాచరణ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ధర్మశాల నుంచి వంతెన పనులు జరుగుతున్న స్థలం నుంచి బస్‌టెర్మినల్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం నాయకులు ఆర్‌ఓబీ పూర్తయ్యేలా ప్రభుత్వాన్ని మేలుకొల్పాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వంతెన పెండింగ్ బిల్లు కాంట్రాక్టర్‌కు చెల్లించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వంతెనలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలుగా ఆర్‌ఓబీ పనులు నత్తనడకన జరుగుతున్నా సర్కార్ శ్రద్ద పూర్తి చేయడంలో చూపడం లేదని విమర్శించారు. గతంలో పిల్లర్ గుంతల కారణంగా కింద పడి ఇద్దరు మృత్యువాత పడ్డారని, గేటు అవతల ఉన్న కాలనీ ప్రజలు గేటు వల్ల అత్యవసర సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వంతెన పనులు జరుగుతున్నాయని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పనులు తరుచుగా నిలిచి పోతున్నాయని పెండింగ్‌లో పెడుతే పార్టీలకు అతీతంగా మరోసారి ఆందోళన నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో ఆరోగ్యానికి చేటు : డిడబ్ల్యుఓ




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారిణి శారద

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యానికి హాని కల్గుతుందని మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ శారద అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జిల్లా సంక్షేమ అధికారిణి శారద, జిల్లా యువాధికారి ఇశయ్య, వెల్‌నెస్ సైకోలోజిస్ట్ డాక్టర్ ప్రతిమలు పాల్గొని డ్రగ్స్‌తో కలిగే నష్టాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం ఎంత ముఖ్యమో, మాదక ద్రవ్యాల వ్యసనానికి పోరాటం ఉలా పోరాటం చేయాలో డాక్టర్ ప్రతిమ అవగాహన కల్పించారు. డ్రగ్స్ నియంత్రణకు మరింత అవగాహన కలి ్పంచాల్సిన అవసరముందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కేపీఆర్ఐటీ డైరక్టర్ డాక్టర్ దేవనాథ్ భట్టాచార్య, ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రఘురాంరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హలో మాదిగ.. ఛలో తుక్కుగూడ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 06న నిర్వహించే హలో మాదిగ.. ఛలో తుక్కుగూడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతానని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగల ధర్మయుద్ధ సదస్సును ఈనెల 6న తుక్కుగూడలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ, చెన్నగళ్ల శ్రవణ్ కుమార్, అనెగళ్ల ఆనంద్ మాదిగ, కళ్లెపల్లి బాల్‌రాజ్ మాదిగ, జాంగారి రమేష్ మాదిగ, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెంటనోళ్ల నరసింహ్మ

## జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారికి సన్మానం



మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామిని సన్మానించిన తానాకాన్ ప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 3, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామిని ప్రముఖ ఆరోగ్య సంస్థల సంఘం, తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్‌హోమ్స్ అసోసిషియేషన్ (తానా) వారు ఘనంగ సన్మానించి సత్కరించారు. మేడ్చల్ జిల్లాలో ఆందిస్తున్న ఆరోగ్యసేవలను, విశిష్ట సేవలను గుర్తించి తానాకాన్-2024వారు గుర్తించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ సమక్షంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామిని వారు ఘనంగ సన్మానించారు. ఆదివారం నగరంలోని నోవోటెల్ తానాకాన్-2024 వారు నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథస్వామిని వారు ఘనంగ సన్మానించి అభినందించారు. మేడ్చల్ జిల్లాలో పలు ఆరోగ్య కార్యకలాపాల్లో, ముఖ్యంగ ఆరోగ్య సంరక్షణ, మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకరావటం, వైద్య సౌకర్యాలు అందించటం వంటి కార్యకలాపాల్లో ఆయన చేసిన సేవలను కృషిని గుర్తించి తానాకాన్-2024 ప్రతినిధులు సన్మానించారు. తానాకాన్- 2024 ప్రతినిధులు, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్‌లో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని విద్యుత్ సర్కిల్ కార్యా లయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. విద్యుత్ శాఖ ఎడి రాజ మల్లేష్, ఏఈ రాంబాబు, ఈఆర్‌ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

## షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత

### బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడిందని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు వైద్యం కోసం షాద్‌నగర్‌కు వస్తుంటారని, వారు మందుల కోసం వెళితే ఆసుపత్రి సిబ్బంది మాత్రం మా దగ్గర మందుల కొరత ఉందని, ప్రైవేటు మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేయాలని చెప్పడంతో సామాన్య ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆరోపించారు. వెంటనే వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించి ఆసుపత్రికి అవసరమైన మందులను సరఫరా చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొడంగల్ రూరల్, నవంబరు 3, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని కలాన్ వాడికి చెందిన ప్రసాద్ (43) అనే వ్యక్తి శనివారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ జీవి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కొడంగల్ పట్టణంలోని కలాన్‌వాడికి చెందిన పార్వతమ్మకు నలుగురు సంతానం. అందులో పెద్ద కుమారుడు ప్రసాద్ మొదటి భార్య లలిత అనారోగ్యంతో చనిపోయింది. వీరికి ఇద్దరు కూతుళ్లు. అయితే 11 సంవత్సరాల క్రితం సేడం తాలూకా అడికే గ్రామానికి చెందిన సురేఖను రెండో వివాహం చేసుకోగా సంవత్సరం క్రితం ఓ బాబు జన్మించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య సురేఖ తల్లిగారి గ్రామం అడికేలో ఉంటుంది. ప్రసాద్ గత నెల 31న భార్యను చూసేందుకు అడికేకు వెళ్లి తిరిగి కొడంగల్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై మృతుడి అమ్మ పార్వ తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డి

**దోమ, నవంబర్ 3 ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని పర్గి ఎమ్మెల్యే టి.రాంమెహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు దోమ మండల కేంద్రములో వరిదాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ రైతులు సన్నవడ్లు పండించుటకు ముందుకు రావాలని తెలిపారు.క్వింటాళ్‌కు 500 బోనస్ రైతులకు ఇవ్వడం జరిగి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలకు పండించిన దాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భముగ దోమలో డిసిఎంఎస్ ఆద్వర్యములో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు.ఈ కార్యమ్రములో డిసిఎంఎస్ మేనెజర్ శ్యాంసుందర్‌రెడ్డి,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి, గుండాల్ ప్రబాకర్‌రెడ్డి, డిసిఎంఎస్ అదికారి వెంకటయ్య,మాజి సర్పంచ్ బాస్పల్లి అనంతయ్య,అయినాపూర్ జాఫర్, రాములు నాయక్,రాఘవెందర్‌రెడ్డి, మాలిశివకుమార్‌రెడ్డి, యూత్ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,లింగన్‌పల్లి నర్సిములు, పాల్గోన్నారు.

## ఏఐటియూసి ఆవిర్భావ వేడుకలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్, చంద్రబాబు, గడ్డం జంగయ్య, పవన్ చౌహాన్, ఆకాష్, సాయి, హాస్పిటల్ వర్కర్స్ కాంట్రాక్టర్ ఖదీర్, కార్మికులు మల్లేష్, నయూం, వేమారెడ్డి, అనిత, శారద, పద్మమ్మ, లక్ష్మమ్మ, ఎన్. పద్మమ్మ, పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న పానుగంటి పర్వతాలు



సదర్ కరపత్రం విడుదల విడుదల చేస్తున్న ఈటెల రాజేందర్

## సదర్ వేడుకలకు ఎంపి ఈటల రాజేందర్‌కు ఆహ్వానం

**జగద్గిరిగుట్ట, నవంబరు 3, ప్రభాతవార్త :** అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ జె.కె.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జగద్గిరిగుట్టలో ప్రతి సంవత్సరంలాగే వైభవంగా సదర్ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా సదర్ కరపత్రం విడుదలచేసి వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ యాదవులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య యాదవ్, సత్యనారాయణ యాదవ్, జగదీష్ యాదవ్, రాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్, బీరప్ప, నాగరాజు యాదవ్, రాజు, శ్రీకాంత్ యాదవ్, రవి యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు



కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం అడప భరణి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కౌతం, శివ కౌతం, రామాయణం, రామదాసు కీర్తన, పుష్పాంజలి, నమశ్శివాయతేయ్, ఇందరికి భయము, ఇచ్చు చేయి, జత్ని స్వరం, శృంగార లహరి, సాధించేన్, జయజయ రామనాధ తదితర అంశాలను ధృవీక, రచన, కీర్తన, నిహారిక, నందిని, శిరీష, అద్విత, వేదశ్రీ, లావణ్య, హాసిని, మనోజ్ఞ, జ్యోతి, హృదయ తదితరులు తమ ప్రదర్శనలో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

## అంతర్ కళాశాల కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు

**-ఛాంపియన్‌గా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలు**

**చిక్కడపల్లి నవంబరు 3 ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటారు. నగరంలోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరిగిన కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో 34 జట్లు పాల్గొనగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల జట్టు ఓవరాల్‌గా రెండవ స్థానంలో నిలిచింది. ఇందులో భాగంగా ఆదివారం పతకాలను గెలుచుకున్న వారిని బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్ సత్కరించి ప్రసంగించారు. ఇలాంటి పోటీలలో మరెన్నో పతకాలను గెలుచుకుని కళాశాలకు పేరును తీసుకురావాలన్నారు. క్రీడల్లో రాణిస్తున్న వారిని తమ కళాశాల ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంబిఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎ.పురుషోత్తమ్ బంగారు పతకం, బిఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థి కె.కౌశిక్ ప్రణయ్ రజత పతాకన్ని, బికాం ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.పుష్కర్ యాదవ్ కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్, డిప్ల విజేతలకు పతకాలు, సర్టిఫికేట్లను అందించారు.

## గాంధీనగర్ డివిజన్‌లో సదర్ సయ్యాట-2024



సదర్ సయ్యాటలో పాల్గొన్న పూస రాజు, వినయకుమార్ తదితరులు

**చిక్కడపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో స్వామి వివేకానందనగర్ బస్తీలో ఆదివారం నిర్వహించిన సదర్ సయ్యాట-2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెవైఎం డివిజన్ ఉపాధ్యక్షుడు సంపత్‌యాదవ్, రాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పూస రాజు, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్‌కన్వీనర్ ఎ.వినయ కుమార్‌లు హాజరయ్యారు. సదర్ సయ్యాట-2024లో దున్నపోతు విన్యాసాలను నిర్వహించారు. అనంతరం సదర్ నిర్వాహకులు అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, సాయికుమార్, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు, ఆకుల అభిషేక్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కళా,సేవా రంగాలలో మహిళలకు పాధాన్యత కల్పించాలి

**-విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రజనీ**

**చిక్కడపల్లి, నవంబరు 2ప్రభాతవార్త:** ప్రముఖ సంఘసేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సేవలు అజరామరమని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ అన్నారు.అరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘసేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి స్మారక జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కళారత్న డాక్టర్ బిక్కికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ టి.రజనీ హాజరై వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించి అభినందించి ప్రసంగించారు. మహిళలు త్యాగమూర్తులే కాదని, కళా,సేవా రంగాలలో మహిళలకు సమాన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అరిగపూడి కృష్ణకుమారి, అరిగపూడి విజయకుమార్ దంపతుల సేవలు చిరస్థాయిగా గుర్తుండి పోతాయన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ టి.రజనీ, జస్టిస్ బి.చంద్రకుమార్, ఆదాయపన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహప్ప, పూర్వ పోలీసు ఉన్నతాధికారి బి.వి.రమణకుమార్, తెలుగువన్ నిర్మాత కంఠంనేని రవిశంకర్, పాత్రికేయులు వైఎస్ఆర్.శర్మ, ప్రముఖ కవి డాక్టర్ జల్ది విద్యాధరరావు, డాక్టర్ నాళేశ్వరం శంకరం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాహిత్య, కళా, జర్నలిజం, సేవారంగాలలో విశేష ప్రతిభ కనబర్చిన డాక్టర్ రామకృష్ణ కోదూరి, భగీరథ, గీతంజలి, రామచందర్‌నాయక్, వి.శ్రీనివాస్, కె.అల్పన జ్యోతి, రాంబాబు, శ్రీరామ్‌దత్తి, విజయభాస్కర్‌లకు కృష్ణకుమారి స్మారక జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాధాకుసుమ, పద్మశ్రీలత, శ్రీపేరిలు నిర్వహించిన కవిసమ్మేళనం అలరించింది.



వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ

# హబ్సిగూడ సర్కిల్‌లో మరో 5 సబ్ స్టేషన్లు ఏర్పాటు

**ఎస్ఇ బ్రహ్మం**

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** హబ్సిగూడ సర్కిల్ పరిధిలో రూ.100 కోట్లతో విద్యుత్ సంస్కరణలు చేపడుతున్నామని హబ్సిగూడ సూపరిటెండెంట్ ఇంజనీర్ బ్రహ్మం పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్‌లోని ఎస్ఇ కార్యాలయంలో జరిగిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో ఎస్ఇ బ్రహ్మం, డిఇ టి.సుబ్బారావు, ఎడిఇలు బాలకృష్ణ, దశరద, నరేష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్ఇ బ్రహ్మం మాట్లాడుతూ హబ్సిగూడ సర్కిల్‌లో కొత్తగా మరో ఐదు సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మేడిపల్లి, వెంకటాపూర్, బంగారు మైసమ్మ టెంపుల్, ఉప్పల్ భగాయత్, చిలుకానగర్‌లలో నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా మరో 500 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన 33 కెవి విద్యుత్ వైర్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీరో బిల్లు కారణంగా ప్రతి నెలా రూ.5 కోట్ల 71లక్షల భారం పడుతుందని, దీనిని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. మొత్తం ఒక లక్ష 28 వేల మంది జీరో బిల్లుకు అర్హత ఉన్నారని, వీరిలో ఒక లక్ష 10వేల మందికి జీరో బిల్లు అమలు అవుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ బిల్లులు తీసే సమయంలో ఎక్కువ రోజులు గడిచినా 30 రోజులకే బిల్లు వేస్తామని తెలిపారు.కొత్తగా విద్యుత్ లైన్లు వేయాలంటే జీహెచ్‌ఎంసి నుంచి తగు రుసుం చెల్లించాలని కోరారు. రామంతాపూర్ భగాయత్‌లో ప్యానల్ బోర్డులు ఇవ్వడం లేదని, ఇంటి అనుమతులు లేవని తిరస్కరిస్తున్నారని కాలనీ నేత అల్లాడి నిరంజన్‌గౌడ్, లక్ష్మయ్య, రమేష్‌లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ పాలసీ ప్రకారం నడుచుకుంటున్నామని, కొత్తగా బాక్స్‌లు ఇవ్వడం లేదని ఎస్ఇ బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ప్రజలనుంచి 12 ఫిర్యాదులు వచ్చినట్లు అధికా రులు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఎఇలు కిరణ్‌కుమార, వినయ్‌కుమార్‌రెడ్డి, బి.నాగరాజు, గణేష్, కె.నాగరాజు, వేణు గోపాల్, నిఖిల్, రాములు, పలువురు వినియో గదారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున ఎస్ఇ

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం : డిఇ

**నాంపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త :** ప్రజలకు 24 గంటలు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని, ఈ విషయంలో వారికి ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు ఎదురుకాకుండా ఎప్పటికప్పుడు యుద్ధప్రాతిపదిక నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ ఏసిగార్డ్స్ డీఇ విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ పంపిణీలో ఎలాంటి రాజీలేకుండా సిబ్బంది అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు రెడ్‌హిల్స్‌లోని విద్యుత్ ఆఫీసు ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వారి సమస్యల పరిష్కార దిశగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కరెంటు సరఫరాలో అంతరాయాలు, వీధిదీపాల నిర్వహణ, విద్యుత్ బిల్లింగ్, ట్రాన్స్‌ఫార్మర్ల సంబంధిత పలుఫిర్యాదులు చేశారు. ఆయా ఫిర్యాదులను అధికారులు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీనిచ్చారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ ఎక్కడా విద్యుత్ పంపిణీకి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, సాంకేతిక లోపం, ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ సిబ్బంది మరమ్మత్తులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరిస్తున్నారని వివరించారు. ప్రజలు తమ ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే సాధ్యమైన త్వరగా పరిష్కార చర్యలు గైకొంటామని, ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోతే వెంటనే బాగుచేయడమే కాక ప్రత్యామ్నాయంగా అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అయితే వినియోగదారులు నెల నెలా తమ బిల్లులను సకాలంలో చెల్లించాలని, తద్వారా మెరుగైన సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు అసిస్టెంట్ ఇంజనీర్లు చిలుక నారాయణ, సత్యనారాయణ, నజియా సుల్తానా తదితర సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిఇ విజయకుమార్

# 6 నుంచి అన్నివర్గాల సమాచార సేకరణ ప్రారంభం

**బిసి కమిషన్ రాష్ట్ర చైర్మన్ నిరంజన్**

**చిక్కడపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి బీసీలతో పాటు సమాజంలోని అన్నివర్గాల వారి సమాచారాన్ని సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ పి.నిరంజన్ అన్నారు. ఇంటింటికి వచ్చి ఎన్యుమరేటర్స్ ఈ సమాచారాన్ని సేకరిస్తారని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ గ్రామీణబ్యాంక్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నిరంజన్ మాట్లాడుతూ మొత్తం జనాభాలో ఎవరి జనాభా ఎంత ఉంటుందో సమాచార సేకరణలో తెలిసిపోతుందని,దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను జాతీయం చేశారని అన్నారు. కొన్ని కులాల జీవన విధానం గురించి చెబుతుంటే చాలా బాధ కలుగుతోందని, ఏ జిల్లాకు వెళ్లినా తమిళనాడు తరహాలో చేయాలనే ప్రస్తావన తెస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సేవలు గొప్పవని, ఇంకా మరింతగా ప్రజలకు సేవలందించేందుకు బ్యాంక్ ఉద్యోగులు కృషిచేయాలన్నారు. ఆలిండియా రూరల్‌బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణబ్యాంకుల్లో పనిచేస్తున్న ఓబీసీ ఉద్యోగుల పదోన్నతులు, బదిలీల విషయంలో ప్రగతిని సాధించామని, ఉద్యోగుల సమస్యలను మరింతగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై.శోభ, ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ రూరల్ బ్యాంక్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మమ్మాయి మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.కరుణానిధి, వర్కింగ్‌ప్రెసిడెంట్ చిన్నయ్య, అధ్యక్షుడు బి.రవికాంత్, టిఎస్ ఓబీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వి.దారకర్ణాచారి, బ్యాంక్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్, విశ్రాంత జీఎం పి.శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌బిఐ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రాజు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నిరంజన్

## సెపక్‌తక్రా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రాష్ట్ర అధ్యక్షుడిగా పెరిక సురేష్**

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:**

తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పెరిక సురేష్ కుమార్ ఎన్నికైయ్యారు. ఆదివారం ఫతేమైదాన్‌లో జరిగిన ఎన్నికల్లో 21 మందితో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ సెపక్‌తక్రా అడ్‌హక్ కమిటీ చైర్మన్ జగన్నాథ్‌స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి డీఎల్ నరసింహారావు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్ ఓంకార్ యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ పరాగ్ వాద్వికార్ అబ్జర్వర్‌గా వ్యవహరించారు. కొత్త కార్యవర్గం నాలుగేళ్లపాటు కొనసాగనుంది.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ సెపక్ తక్రాలో రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షునిగా సురేష్‌కుమార్ తోపాటు వైస్ ప్రెసిడెంట్ లుగా జగన్నాథ్‌స్వామి, శ్రీధర్, సంజీవ్‌రెడ్డి, కంచర్ల అనిత, జనరల్ సెక్రటరీగా శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా జితేంద్రనాథ్, జరీఫుద్దీన్, విజయ్‌బాస్కర్‌రెడ్డి, శిరీష, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొరిడె శ్రీకాంత్, ట్రెజరర్‌గా మీనం వికేష్‌కుమార్, మరో 8 మందిని ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ భగాయత్ కాలనీల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి రూ.52లక్షలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదివారం సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, సుర్వి మురళీగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, జలీల్ పాషా, శివాలయం చైర్మన్ నామ్ రాజిరెడ్డి, గరిక సుధాకర్ పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ భగాయత్ కాలనీలలో బాలకృష్ణనగర్ బంగారు మైసమ్మ ఆలయం, కేటిఆర్‌నగర్‌లో డ్రైనేజీ లైన్లు నిర్మాణానికి రూ. 52.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరుచేశారని తెలిపారు. కార్యక్రమంలో నేతలు సురేష్, సంధ్యారాణి, గాయత్రి, సతీష్‌గౌడ్, పూస సత్తయ్య, భాస్కర్, శాగ శ్రీధర్, జిల్లు, సందీప్, భాస్కర్, అరుణ్, సాయి, నరేష్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, సాయి, షకీల్, కాలనీ నేతలు స్వామి, వేణుగోపాల్‌చారి, రేవు కృష్ణయ్య, తిక్కారెడ్డి, నరసింహా, నాగ మల్లయ్య, నాగరాజు, జి.స్వామి, రాంచందర్, వినోద్, నాగిరెడ్డి, రాజేష్‌గౌడ్, శంకర్‌గౌడ్, శ్యామ్, చందు, లింగం, జనార్దన్, శంకర్, రామరావు, సుభాష్, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు నిరంతరం మెరుగైన సేవలు

**టిజిఎస్‌పిడిసిఎల్ రంగారెడ్డి జోన్ సిఈ పాండ్యా**

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారులకు నిరంతరం మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని రంగారెడ్డిజోన్ సిఈ పాండ్యా అన్నారు. ఈమేరకు ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కెపిహెచ్‌బిలోని రంగారెడ్డి జోనల్ కార్యాలయం, సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమావేశం ఘనంగా నిర్వహించారు.దీనికి కెపిహెచ్‌బి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ కు సంబంధించిన గేటెడ్ కమ్యూనిటీ, వివిధ రకాల వినియోగదారులు హాజరయ్యారు. ఈసందర్భంగా వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు,అపాయకారంగా వున్న ట్రాన్స్ఫార్మర్ లు,ట్రాఫిక్ కు ఇబ్బంది గా వున్న స్తంభం లను తొలగించడం, ట్రాన్స్ఫార్మర్ ల స్థాయి లను పెంచడం వంటి వాటి గురించి ప్రస్తావించారు. కేపీహెచ్ బి ఇండిస్ వన్ సిటీ నుంచి నరసింహారావు అనే వినియోగదారుడు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అన్ని సమయాలలో అందుబాటులో వుండి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కారిస్తున్నారని వ్యాఖ్యనించారు. ఈసందర్భంగాఎస్ఈ పాండ్య మాట్లాడుతూ డిపార్ట్మెంట్ అందిస్తున్న సేవలు గురుంచి వివరించారు. అదేవిధంగా వినియోగదారులకు ఏ సమస్య వున్నా ట్విట్టర్, 1912,టీజీఎస్‌పిడీసీల్ యాప్‌ల ద్వారా తెలియ చేయాలని కోరారు. అలాగే విద్యుత్ సిబ్బంది వినియోగ దారుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారి చేసారు. ఈ సందర్భంగా వినియోగ దారులు విద్యుత్ సంస్థ కు అందిస్తున్న సహాయ సహకారాలకు ఎంవిబి చారీ అనే వినియోగదారున్ని విద్యుత్ అధికారులు శాలువ, పుష్ప గుచ్చం తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్ డీఈలు యాదగిరి, శ్యాం కుమార్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సిఈ పాండ్యా



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నర్సింహా, తదితరులు

## 17న ఎఎన్‌ఎంల పోరాట కార్యాచరణ

**సైఫాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** 17 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్)లో పనిచేస్తున్న 2వ ఎఎన్‌ఎంల సమస్యలు పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈనెల 17న రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నామని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఈ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను 2వ ఎఎన్‌ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామల, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పొనుగంటి పర్వతాలతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఎఎన్‌ఎంలు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వృతి వివక్షతోపాటు మానసిక వత్తిడికి గురువుతున్నారని, ప్రభుత్వాలు మారినా వీరి జీవితాల్లో ఏలాంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో ఎఎన్‌ఎంల డిమాండ్లపై విస్తృతంగా చర్చించి పోరాట కార్యాచరణను రూపొందిస్తామన్నారు.

## నేటి తరం ఆచార్యులు, విద్యార్థులకు హరిగోపాల్ మార్గదర్శకులు



హరిగోపాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆచార్యులు,పూర్వవిద్యార్థులు

**సైఫాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** దేశ, విదేశాల్లో పలు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు విశేషమైన బోధనలుచేసిన ఆచార్య కొండూరు హరిగోపాల్ నేటితరం ఆచార్యులకు, విద్యార్థులకు మార్గదర్శకులని విశ్రాంత కమాండర్ వై.వి.వి.ప్రసాద్ చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా, ఆంధ్ర విశ్వవిద్యాలయాల్లో పనిచేసి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ డైరెక్టర్‌గా, విదేశాల్లో ఏష్యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీనియర్ కన్సలటెంట్ (బ్యాంకాంగ్-థాయిలాండ్)లో విద్యార్థులకు బోధనతోపాటు పలు గ్రంథాల రచనలలో ఎంతో తోడ్పాటును అందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదివారం నాడిక్కడ మోక్ష బ్యాక్వెట్ హాల్‌లో జరిగిన స్వర్గీయ కొండూరు హరిగోపాల్ సంతాప సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎంతో మంది విద్యార్థులకు పిహెచ్‌డి రావడానికి తన వంతు కృషి చేశారని, ఆనేక దేశాలలో విస్తృతంగా బోధనలుచేసి తిరిగి వచ్చిన కొండూరు మాతృదేశంలో కూడా మెనేజ్‌మెంట్ కళాశాలను ఏర్పాటు చేసి ఉత్తమ విద్యార్థులను దేశానికి అందించడంలో ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. హరిగోపాల్ కుమారుడు కె.రఘు సందీప్ (లండన్) మాట్లాడుతూ తన తండ్రి నెర్పిన సనాతన ధర్మాన్ని, భారతీయ విలువలను తాము పాటిస్తున్నామని చెప్పారు. ఈ సభలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, కె.సంస్కృత్, భారతీదేవి, డాక్టర్ రమేష్, హరిత, ప్రొఫెసర్ భట్, పూర్వ విద్యార్థులు ఆనేక మంది పాల్గొన్నారు. తొలుత వారు కొండూరు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

**చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు**

## సమగ్ర విధానాన్ని రూపొందించాలి

**చిక్కడపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త:** జస్టిస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(జెఎంఐ) ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజలు, నిపుణులు, వరద బాధితులు, ఇతర వాటాదారులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఫ్లడ్‌ఫ్రీ హైదరాబాద్ అనే అంశంపై జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు వివిధ అంశాలపై తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వరదలు లేని హైదరాబాద్ కోసం జెఎంఐ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సమావేశం అభిప్రాయపడింది. ముఖ్యంగా నగరంలో ప్రజల శ్రేయస్సును కాపాడుతూ, చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ ద్వారా వరదలను నివారించడానికి అందరూ భాగస్వాములు కావాలని, ఇందుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని సమావేశం డిమాండ్ చేసింది. శాస్త్రీయంగా ప్రామాణికంగా మార్గదర్శకాల ప్రకారం చెరువులు, కుంటలు, నాలాలతో సహా అన్ని నీటి మూలాలపై సర్వే నిర్వహించాలని, అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని, బాధితులకు ముందస్తు పరిహారం అందించడంతో పాటు పునరావాసం కల్పించాలని సమావేశం అభిప్రాయపడింది. అదే విధంగా చెరువులు, కుంటలను పూర్వస్థితికి తిరిగి తీసుకురావాలని, వాటిని శుద్ధి చేయడంతో పాటు మురుగునీటి కాల్వలను బాగుచేసి భవిష్యత్తులో సమస్యలను రాకుండా చూడాలని, నీటి శుద్ధీకరణ త్వరితగతిన చేపట్టాలని, నీటి సమీకరణ జరగాలని, పర్యావరణ చట్టాలను అమలు చేయాలని, నగరంపై ఒత్తిడిని తగ్గించడానికి రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. నీటి మూలాలను ధ్వంసం చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని, చట్టబద్ధ పాలన జరగాలని, నిష్పక్షపాతం లేకుండా, సమానత్వాన్ని పాటిస్తూ అక్రమ నిర్మాణాల కూల్చివేతలను అమలు చేయడంతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థాయిలను పరిగణలోకి తీసుకోకుండా, చట్టాన్ని ఉల్లంఘించిన వారందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. స్థానికంగా స్వపరిపాలనను బలోపేతం చేయడంతో ప్రజలు, స్థానిక ప్రభుత్వాల భాగస్వామ్యం చాలా అవసరమని అభిప్రాయపడింది.

## ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**హాజరైన ఇన్‌చార్జ్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు**

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:** విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ స్థాపనకు గుర్తుగా టిజిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో విద్యుత్ వినియోగదారుల దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం మింట్ కాంపౌండ్, మెట్రో జోన్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు,ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వినియోగదారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని పలు విలువైన సూచనలు, సలహాలు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలు సంస్థ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి డైరెక్టర్ లు, చీఫ్ ఇంజినీర్లు మాట్లాడుతూ, తమ సంస్థలోని ఆర్టిసన్ నుండి సీఎండీ వరకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా సేవలందిస్తున్నారన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవల కల్పనకు సంస్థ పరిధిలో చేపట్టే దైనందిన వ్యవహారాల్లో అధునాతన సాంకేతికతను పొందుపరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముందుగా, వినియోగదారులకు గల హక్కులు, వారి సమస్యల పరిష్కరణ కోసం వున్న ప్రత్యామ్నాయ వేదికల గురించి మెట్రోజోన్ ఛీఫ్ ఇంజనీర్ చక్రపాణి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్‌లు, నంద కుమార్, డా. నర్సింహులు, చీఫ్ ఇంజినీర్లు, సాయి బాబా, వెంకట్, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, వెంకన్న,కరుణాకర్, శ్రీ గోపయ్య,సోమి రెడ్డి, దిలీప్ కుమార్, ఇతర డివిజనల్ ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.




అధికారులకు సమస్యలు వివరిస్తున్న వినియోగదారులు

## విగ్రహ ప్రతిష్టాపనలో మూడు రోజులు అన్నదానం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** ఫరూఖ్‌నగర్ మండలం లోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 26, 26, 28 తేదీల్లో ఆంజనేయ స్వామి, శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మూడు రోజుల పాటు అన్నదానం చేయనున్నట్లు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అనుచరుడు, బీఆర్ఎస్ నాయకుడు గుట్ట రాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుట్టరాజును అభినందించారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షునిపై అసంతృప్తి!

**నవాబుపేట నవంబర్ 3, ప్రభాతవార్త:** ఇటీవల మండలంలో చోటు చేసుకున్న రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలలో భాగంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా మండల పరిధిలోని మూభారక్‌పూర్ గ్రామానికి చెందిన దయాకర్‌రెడ్డిని పార్టీ మండల అధ్యక్షునిగా జిల్లా కమిటీ నియమించింది. అయితే ఈ నియామకంపై మెజారీటి కార్య కర్తలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఉత్స హంగా కార్య కలాపాల్లో పాల్గోనడం లేదని పార్టీ నాయకులే బాహటంగా చెబుతున్న తీరు కొనసాంతోంది. దయాకర్‌రెడ్డి సీనియర్ నాయకులైనప్పటికీ ఆయ న సంకుచిత మనస్థత్వం గల నాయకుడని ఈ నేపథ్యంలో పార్టీని బలోపేతం చేయడంలో ఇబ్బందులు ఏర్పడుతాయనే సందేహా లు వ్యక్తమవుతున్నాయి. దయాకర్‌రెడ్డి బాధ్యతయుతంగా వ్యవహరించే విధంగా తనకుతానుగా మలుచుకుంటే సముచితంగా ఉంటుం దని కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేని పక్షంలో అధి ష్టానం తుదినిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని వారు భావిస్తున్నారు.

## వైన్స్ యాజమాన్యం సమన్వయం పాటించాలి

**నవాబుపేట నవంబర్ 3, ప్రభాతవార్త:** మద్యం సేవించిన వారు కొంత అసహనం ప్రదర్శించడం రివాజు వారి పట్ల ఆయా వైన్స్‌ల యాజ మాన్యం, సిబ్బంది కొంత సమప్వయం పాటించాల్సి న అవసరం ఉన్న ది. మద్యం సేవించిన వారు కొంత విచ్ఛక్షణ కోల్పోవడం వింతగా ప్రవర్తించడం సహజంగానే నిత్యకృత్యం, అయితే శుక్రవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న వైన్స్ వద్ద చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఎత్రాజ్‌పల్లి గ్రామానికీ చెందిన ఓ వ్యక్తికి వైన్స్ సిబ్బంది మధ్య జరిగిన ఘర్షణలో సదరు కష్టమర్‌ను సిబ్బంది దాడిచేసి తీవ్రం గా కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆదివారం తెలిపారు. ఏదైనా ఘర్షణ చోటు చేసుకుంటే కూతవేటులో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వ కుండా దాడి చేసి గాయపరచడం సముచితం కాదని పలువురు అభి ప్రాయం వ్యకం చేస్తున్నారు. అయితే మద్యం సేవించిన వారిపట్ల వైన్స్ సిబ్బంది సమ న్వయం పాటించాని మద్యం మత్తులో ఉన్నవాకీ ఏదైనా హాని సం భవిస్తే కుటుంబం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అందుకు వైన్స్ యాజమాన్యం మాధ్యత వహించాల్సి వస్తుందని ఈ లాంటి ఘటనలు పూఃణరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి : వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం, వారి ఐక్యత కోసం ఈనెల 5న నిర్వహించే ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యకారుల సంక్షేమ సంఘం అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని రెడ్డి సేవా భవన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా పాల్గోనాలని ఆయన కోరారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అందరు ఆత్మీయంగా కలుసు కొని ఉద్యమకారుల మంచి చెడులు మాట్లాడుకొని, భవిష్యత్ కార్యా చరణ రూపొందించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు ఐక్యమత్యంగా పనిచేయాలని సూచించారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన గుర్రంపల్లి శ్రీనివాస్‌యాదవ్



**శంషాబాద్, నవంబర్,03 ప్రభాతవార్త :** పాలమాకులలో జరిగిన గుర్రంపల్లి వినయ్‌కిషోర్ యాదవ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతల కు జాతీయ ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ బహుమతులు అందజేశారు. గత వారం రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొ న్నాయి. వారం రోజుపాటు పోటాపోటీగా సాగిన లీగ్ మ్యాచ్‌లలో చివరకు రెండు జట్లు ఫైనల్‌కు వచ్చాయి. వీరికి బహుమతులు అం దజేసిన సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ క్రీడల పట్ల గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రోత్సహించడం కోసం ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో ప్రతిభ ఉన్న యువకులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం వారి ప్రతిభకు సాన పెట్టడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. విన్నర్ రన్నర్ జట్లుకు బహుమతులతోపాటు నగదు కూడ అందజే యడం జరిగిందని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎల్ఎస్ ఫౌండేషన్ సభ్యుడు గుర్రంపల్లి మనోజ్‌కుమార్ యాదవ్ మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు కోటేశ్వర్‌గౌడ్ లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఊమ్లా నాయక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్షానికి రైతు బలి



**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 03,(ప్రభాతవార్త):** విద్యుత్ అధికారుల నిర్లక్షానికి రైతులు బలి అవుతున్నారని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడిగె రాజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామాన్ని ఆయన సందర్శిం చారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కురువ చిన్న కిష్టయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కిష్టయ్య పొలంలో విద్యుత్ వైర్లని ఆయన చూసి వివరాలు తెలుసుకున్నారు. 15సంవత్సరాల కిందట మంజూరు అయిన వద్యుత్ లైన్ నిబంధల ప్రకారం ఏర్పాటు చేయకపోవడం వల్లన విద్యుత్ తీగలు కిందకు వేలాడి ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ అధికారుల స్పందించి కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొందరుఞ్గు మండల కిసాన్ సంఘ్ కార్యదర్శి రాయికంటి రామస్వామి, జిల్లెడు చౌదరిగూడ మండల కార్యదర్శి జంగయ్య, తదితరులు ఉన్నారు.



ఎంపి నిధుల నుండి వచ్చిన వీధిలైట్లను చూపిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలకు వెలుగులు

### పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలకు వెలుగులు నిండుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చోరువతో ఎంపి చామల కిరణకుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం మంచాల మం డలంలోని 23 గ్రామ పంచాయితీలకు రూ.27లక్షల విలువగల వీది లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆరుట్ల గ్రామ మాజి సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామల్లో వీదిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలుపగానే తక్షణమే స్పందించి వీదిలైట్లు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, ఎంపి చామల కిరణకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి కావలి శ్రీనివాస్, మాజి సర్పంచ్ మోహన్ నాయక్, రాజు, ధర్మ నాయక్, గుడ్డిమల్ల చంద్రయ్య, మెగావత్ లక్ష్మ నాయక్, జివ్లా నాయక్, రఘునాయక్ తదితరులున్నారు.

## ఏపి మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



శంషాబాద్ విమానాశ్రయంలో ఏపి మంత్రి నారాలోకేష్‌ను స్వాగతం పలుకుతున్న దామోదర్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రా నిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన ముగించుకొని ఆంధ్రప్ర దేశ్ తిరుగు ప్రయాణంలో శంషబాద్ విమానాశ్రయంలో టిడిపి ఇబ్రహీం పట్నం తెలుగుయువత మండల అధ్యక్షులు మెట్టు దామోదర్ రెడ్డి స్వాగతం పలికారు.

### భవానినగర్‌లో వెలుగులు తీసుకురావడంలో కౌన్సిలర్ కీలక పాత్ర



**కొత్తూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారు లకు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ఫిర్యాదు చేశారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని భవానినగర్ కాలనీలో ఉన్న విద్యుత్ సమస్యలపై ఆదివారం విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ సమస్య సమావేశంలో కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ఫిర్యాదును అధికారులకు అందజేశారు. అనంతరం కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ భవానినగర్ కాలనీలో రోడ్డుపై విద్యుత్ స్తంబాలు శిథిలవస్థకు చేరిందని, సమస్యను పరిష్కరించి నూతన స్తంబాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్లపై ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొందరగా తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు నరసింహ, మిథున్, ముక్తార్, కాలనీవాసులు ఉన్నారు.

## సురంగల్‌లో సదర్ సమ్మేళనం జోరు

### యాదవులంతా ఏకమై అలయ్ బలాయ్
### అందరిని ఆకట్టుకున్న విన్యాసాలు



**మొయినాబాద్, నవంబర్,03 ప్రభాతవార్త :** సదర్ సమ్మేళనం జోరు, యాదవులంతా ఒక్కదాటిపైకి వచ్చి అందరు కలిసి దున్నపోతులతో వచ్చి అలాయ్‌బలాయ్ కార్యాక్రమాన్ని చేసి, బ్యాండ్ మేళతాలలతో దున్నపోతులతో యువకులు తీరోక్క విన్యాసాలు, గ్రామస్దులనంతా ముగ్దులను చేసింది, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలోని గొళ్ళ,కురుమలంతా కలిసి సదర్ సమ్మేళనం నిర్వహించారు, దున్న రాజులను ఎంతో అందంగా అలంకరించి, అందంగా ముస్తాబు చేసి ఉరేగింపుకు తీసుకొచ్చారు, యువ కులు, ఆటపాటలతో చిందులు వేస్తు, దున్న రాజుల పై ఎక్కి చేస్తున్న నృత్యాలను తిలకించేందుకు గ్రామస్తులందరిని అకర్షింపజేశాయి, గ్రామంలోని అన్నికులాలు, అన్ని వర్గాలు యాదవ సోదరులతో కలిసి ఆడిపాడారు. సురం గల్ సదర్ ఉత్సవాల నిర్వహకులు,యాదవ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు, కర్రేగొల్ల యాదగిరి యాదవ్, సురంగల్ యాదవ సంఘం నాయకులు, సోమ సుందరయ్య యాదవ్, సోమ శ్రీనివాస్ యాదవ్, ద్గర్గం నరసింహ యా దవ్, సోమ జ్ఞానేశ్వర్ యాదవ్, సోమ జంగయ్య యాదవ్, దుర్గం అంజి యాదవ్, సోమ శ్రీశైలం యాదవ్, దుర్గం బిక్షపతి యాదవ్, జవోజి రవి యాదవ్, సోమ రాజు యాదవ్, పోతుల రాజు యాదవ్,సోమ రాజు యాదవ్, మర్ల విజేయ్ కుమార్ యాదవ్, జవోజి రాజేష్ యాదవ్, దుర్గం మల్లేష్ యాదవ్, సోమ క్రిష్ణ యాదవ్, సోమ రమేష్ యాదవ్, సోమ మహేందర్ యాదవ్, అంజి యాదవ్, మల్లేష్ యాదవ్, సోమ వెంకటేష్ యాదవ్, సోమ కుమార్ యాదవ్ పాల్గొన్నారు,

## పేదలకు అండగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు

**కడ్తాల్,నవంబరు 03 ప్రభాతవార్త :** పేదలకు అండగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని ట్రస్టు ఛైర్మన్, మాజీ జడ్పీటిసి సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. నాలుగేళ్ల క్రితం మొదలైన సేవ నేడు ఊరు వాడ పట్నం తేడా లేకుండా ఎక్కడ ఆపద ఉంటే అక్కడ చేరుకుని పేద ప్రజలకు ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న ట్రస్టు 5వ వార్షికోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో పేద ప్రజలకు విద్యార్థులకు ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్ర మాలు చేయనున్నట్లు వారు తెలిపారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## మండలానికి అదనపు బస్సులు నడపాలి

**దౌల్తాబాద్,నవంబర్ 04 ప్రభాతవార్త;** దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాలకు అదనపు బస్సులు నడపాలని ఆయాగ్రామాల ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. మండల పరిదిలోని దౌల్తాబాద్-కోస్గి, బాలంపేట్-కొడంగల్ తదితర గ్రామాలకు ఒకేఒక్క బస్సు నడవడంతో విద్యార్థుల పరిస్థితి చాలా ఘోరంగా తయారైందన్నారు. మండలంలోని పలుగ్రామాలకు అందుబాటులో బస్సుసౌకర్యం లేకపోవడంతో ప్రయివేటు వాహనాలను ఆశ్రయించ వలసి వస్తుందని,ప్రయివేటు వాహనాలవలన ప్రమాదబరితమైన ప్రయానం చేస్తున్నామన్నారు. అదేవిదంగా మండలంలోని పలు గ్రామాలకు ఒకేఒక్కబస్సు నడపడంతో బస్సులో కూర్చొని ప్రయానిం చడానికి స్థలంలేక ప్రమాదబరితంగా చిన్నపిల్లలు బస్సుపైఎక్కి ప్రయానం చేయవలసి వస్తుందన్నారు. సంబందిత అధికారులు ఎలాంటి ఘోరప్రమాదా లు జరగకముందే వెంటనే స్పందించి మండలంలోని పలు గ్రామాలకు అద నపుబస్సులు నడపాలని ఆయాగ్రామాల ప్రజలు,విద్యార్థులు కోరుతున్నారు.

## టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డికి సన్మానం



నర్సి రెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని ఘట్‌కేసర్ మండల టిడిపి నాయకులు సన్మానించారు. మేడ్చల్ నియోజకవర్గ టిడిపి మాజీ సమన్వయకర్త సుంకరి వెంకటేశ , ఘట్‌కేసర్ మండల మాజీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్‌ల ఆధ్వర్యంలో పలువురు నాయకులు టీటీడీ సభ్యులు నర్సిరెడ్డిని ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో సనా ్మనించారు. టిడిపి సీనియర్ నేత నర్సి రెడ్డిని ఎంపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమం లో నాయ కులు టి.మహేశ్‌బాబు, సామల జగన్మోహన్‌రెడ్డి, కొండా జంగారెడ్డి, ఉమా శంకర్‌గౌడ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస పూజలు ప్రారంభం..దీపారాధన



ఎదులాబాద్‌లో దీపారాధన చేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబా ద్‌లోని శ్రీభ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆలయంలో నెల రోజుల పాటు జరిగే కార్తీకమాస పూజల కోసం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, కంట్లం శివకుమార్‌లు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పూజలు పాల్గొని కార్తీక దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. కార్తీకంలో దీపారాధన చేయడం ద్వారా అభిషేక ప్రియుడైన శివునికి పాలు, తెనెతో అభిషేకాలు చేస్తే వెయ్యి యుగాలలో చేసిన పాపాలన్ని తొలగిపోతాయని చైర్‌పర్సన్ పావని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమెను ధర్మకర్తలు శాలువాతో సన్మానించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మర్పల్లి నవంబర్ 03,ప్రభాతవార్త:** మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన మ్యాతరి జైలు, గుర్రంగట్టు తాండా కి చెందిన మూ డవత్ శంకర్ నాయక్‌లు అనారోగ్యంతో మృతి చెందగా. ఈ విషయం తెలుసుకున్న మర్పల్లి మాజి జెడ్.పి.టిసి పబ్బే మధుకర్ మృత్యుల నివా సానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5 వేల రూపాయలు చోప్పున ఆర్థిక సాహయం చెశారు. పట్లూర్ మాజి సర్పంచ్ ఇందిర అశోక్ గారు పట్లూర్ గ్రామానికి మ్యాతారి జైలు కుటుంబానికి 2 వేల రూపాయలు అర్థిక సాహయం అందజేశారు. విరితో పాటు అశోక్, రామేశ్ మిత్ర,మాజిసర్పంచ్‌లు సోనిబాయి,ఉప సర్పంచ్ పాండునాయక్ నాయకులు నవిన్,సర్థార్‌సింగ్, రాజు,వికాస్, ప్రవిణ్, ఆకుల శంకర్, గోపాల్,రాజు,మాణిక్యం,సంగమేశ్వర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :**

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ బి.కాంత్‌రెడ్డి, ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బుగ్గారెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది రోగులకు చికిత్స అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల స్వైరవిహారం చేయడంతో డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చన్నారు. డాక్టర్లు అనురాగ్‌రెడ్డి, డాక్టర్ విజయ, ఆసుపత్రి సిబ్బంది సురేష్, కిరణ్, ఫయాజ్, సాయి, చైతన్య,రాష్ట్ర నాయకులు జె.రాజేందర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్, కమ్మరి శ్రీనివాస్, నవీన్‌కుమార్, రాంచెందర్,రాజేందర్, రాములు, సతీష్ తదితరులు ఉన్నారు.

## సోమారంలో బిజెపి సభ్యత్వ నమోదు

**మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వ నమోదును చేయించుకుంటున్నారని బిజెపి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రపంచంలోనె అత్యదిక కార్యకర్తలు గల బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు ఎక్కడ చూసినా భారీ స్పందన వస్తున్నదని అన్నారు. మేడ్చల్ మండల బిజెపి అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు పుష్ప మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి, వెంకటేష్, బాల్‌రాజ్, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త** కల్వకుర్తి నియోజకవర్గం తలకొం డపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన బయ్యా చెన్నయ్య మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ ఎరీఞ్జ నాయకుల ద్వారా తెలు సుకున్న తలకొండపల్లి మండల మాజీ జడ్పిటిసి బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయ కులు ఉప్పల చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ 3000 రూపాయలు మృతిని కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ అత్తన పాండు డాక్టర్ నరసింహ చౌటి విజయ్‌కుమార్ బయ్యా కృష్ణయ్య జెనిగే జంగయ్య జెనిగే రమేష్ జెనిగే నరసింహ యాదయ్య శంకరయ్య లక్ష్మయ్య చౌటి సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో..**



**తలకొండపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి జంగమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య కార్యక ర్తలతో కలిసి మృతదేహాన్ని సందర్శించి మృతురాలి కూతురు మరియు కుటుం బ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ద్వారా 3000 రూపాయలు, స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ ద్వారా 1000 రూపాయలు, మొత్తం 4000 రూపాయలను అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య మాజీవార్డు మెంబర్ కాలూరి నరసింహ మానుపాటి నరసింహ బ్యాగరి రాములు ఎండి అజ్జి గౌరెల్లి బిక్షపతి కాలూరి బాల మైసయ్య వడ్డే సాయిలు తొగరి కృష్ణయ్య కంబాలపల్లి కృష్ణయ్య కాలూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖోలో సత్తాచాటిన విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న మహిపాల్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 3, ప్రభాతవార్త:** తాండూరులోని గౌతమి మాడల్ స్కూల్ విద్యార్థులు ఖోఖోలు సత్తాచాటారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి అండర్ 17 ( బాలుర) ఖో ఖో పోటిల్లో వికారాబాద్ జిల్లా తాండూరు గౌతమి మాడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ నెల 1న శుక్రవారం సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన అండర్ 17 బాలుర విభాగంలో పదవ తరగతి విద్యార్థులు అనిల్ రాథోడ్, చందు యాదవ్‌లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖోఖో పోటిలకు ఎంపికయ్యారు. ఈ ఇద్దరు విద్యా ర్థులు నవంబర్ రెండవ వారంలో జరిగే పోటిలలో రంగారెడ్డి జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ సంగారెడ్డి,ప్రిన్సిపాల్ కొండారెడ్డి, ఉపాధ్యాయ బృందం పీఈటి గఫార్‌ను, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. కష్టంతో పాటు ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యం ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగితే విజయం తమదేనని అన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం సంతోషం

### ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుత్త తండ్రి క్రాంతి కుమార్

**మొయినాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకా రులను ప్రోత్సహించడానికి తమ వంతు బాధ్యతగా సహయ సహకారాలు అందిస్తానని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారణి తండ్రి క్రాంతి కుమార్ అన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామ రెవెన్యూలో ఉన్న జ్వాల గుత్తా అకాడమీని ప్రారంబించి నాలుగు సం వత్స రాలు పూర్తి అయిన సందర్భంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వ హించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువకులకు, క్రీడాకారులకు, క్రీడల్లో ఎంతో నైపుణ్యత ఉన్నప్పటికి అవకాశా లు, లేక, సరైన దిశ,నిర్దేశాలు, ప్రోత్సహం లేక క్రీడల్లో ఎనకబడి పోతున్నా రన్నారు, జ్వాలగుత్తా బాడ్మింటన్ అకాడమీ ప్రారంభించి, నాలుగేళ్ల పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన టోర్నమోంట్‌లో విజేతలుగా నిలిచిన మొయి నాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామానికి చెందిన, చేగూరి మహ రాజ్ గౌడ్, పడమటి జనార్దన్ రెడ్డిలకు, బహుమతులు అందేజేశారు. ముఖ్యమంగా గ్రామీణ ప్రాంతాలోని క్రీడాకారుల యొక్క నైపుణ్యాన్ని వెలి కితీసేందుకు ప్రత్యేకంగా కొన్ని కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు,

## మృతురాలికి ఘన నివాళి



**షాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** షాబాద్ మండలం తిమ్మరెడ్డి గూడ మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతలపాండు తల్లి మద్దూరు పోచమ్మ శనివారం మరణించగా ఆమె పార్థివదేహానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి పామెన భీంభరత్ ఆది వారం నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియ జేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు సురేం దర్‌రెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసి డెంట్ నర్సింలు, చెన్నయ్య, జిల్లా సెక్రటరీ భార్గవ్, మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, అశ్వ మత్, పాపాపంతులు, మాధ వరెడ్డి, సంతోష్‌రెడ్డి, నారాయణ, మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జం గయ్య, రుద్రారం అధ్యక్షులు కావలి మాణిక్యం, తిర్మలాపూర్ శ్రీరాం రెడ్డి, తమ్మలి రవీందర్, శ్రీరాం రెడ్డి, బందయ్య, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, తాళ్లపల్లి మాణిక్యంగౌడ్,బాలరాజు ఉన్నారు.


**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS :: AT : HYDERABAD**
**O.S NO. 480 OF 2024**

BETWEEN:
1. Sameera Iruvanti w/o Vishnu Ram Sayi Iruvanti
2. Praveen Kumar Chakravarthy s/o K.V.Kameshwar Rao,
...PLAINTIFFS

V/s
Joint Sub-Registrar and 3 others
...DEFENDANTS

The General Public is hereby informed that, the above named plaintiffs filed the suit for declaring the Plaintiffs Sameera Iruvanti and Praveen Kumar Chakravarthy as Legal Heirs of the deceased, Late KV Kameswara Rao and Late Vuppuluri Ramalakshmi @ Dr.K.B.Lakshmi @ Lakshmi Kamesh and successors & Legal heirs in respect of the Suit Schedule-A, Schedule-B and Schedule-C properties.
If anybody is having any interest or any objections are hereby directed to appear before the Hon'ble court personally on **02ND DECEMBER, 2024 AT 10.30 A.M** in the above O.S, otherwise, the subject matter will be adjudicated in your absence, according to law.

**"BY ORDER OF THE COURT"**
Smt. D. Vathsalendra
Advocate
// Counsel for Plaintiffs //
Ashok Nagar, Hyderabad-20, T.S.
Cell:- +91 7799349993



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**దోమ, నవంబర్ 3 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని పాలేపల్లి గ్రామంలో ఆర్టీసీ డ్రైవర్ దస్తయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్ మాతృమూర్తి జబీవలే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పులమహేష్‌రెడ్డి ఆదివారం నాడు పాలేపల్లి గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు సంతోష్,పురుషోత్తం, హనుమంతు, గంగాపురి మాజీఉపసర్పంచ్ రమేష్,వెంకటయ్య ,మల్లేష్,కాజామియా, బిఆర్ఎస్ గ్రామనా యకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకలు

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) నవంబర్ 3, ప్రభాతవార్త:** సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్ సబ్ డివిజన్ దుబ్బాక ఆధ్వర్యంలో ప్రతి యేట దుబ్బాకలో సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దుబ్బాక ఏడీ సివిల్ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌ని పొదుపుగా వాడుకుని, సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యుత్‌కి ఏలాంటి అంతరాయ లేకుండా మా సిబ్బంది 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. విద్యుత్ సిబ్బంది సూచించిన సూచనలు ప్రజలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేటభూంపల్లి ఏఈ కనకయ్య, దుబ్బాక రూరల్ ఏఈ జయకృష్ణ, దుబ్బాక ఏఈ కనకరాజు, మిరుదొడ్డి ఏఈ శ్రీకాంత్, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## సర్వే నిర్వహించడం విద్యా ప్రమాణాలను పాతరేయడమే

### తపస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, నవంబరు 3, ప్రభాతవార్త :**
సమగ్ర కుల గణన పేరుతో మూడు వారాల పాటు పాఠశాలలను మూసివేసి సర్వే నిర్వహించడం విద్యా ప్రమాణాలను పాతరేయడం లాం టిదని..ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శిశు మందిర్‌లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ధర్మ ప్రగతి దీక్ష సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మాత్రమే సర్వే విధులను అప్పగించడం సరికాదన్నారు. ఉపాధ్యాయులందరికీ సర్వే విధులను కేటా యించి తక్కువ సమయంలో కుల గణన పూర్తి చేయించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన సమావేశంలో తెలిపిన అభిప్రాయాలను పక్కనపెట్టి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసేలా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు కుల గణన చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ విద్యార్థుల సంక్షేమం కోసం సైతం ఆలోచించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సంక్షేమమే ఉపాధ్యాయుల సంక్షేమంగా భావించి అందరికీ విధులు కేటాయిస్తే పాఠశాలలను మూసి వేయకుండా తక్కువ సమయంలో కుల గణన పూర్తి చేస్తామన్నారు. ఈనెల చివరి వారంలో న్యాస్ పరీక్ష ఉండని జాతీయ స్థాయిలో విద్యార్థుల విద్యా ప్రమాణాల నిర్ధారణ కోసం నిర్వహించే ఈ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాల్సిన సమయంలో మూడు వారాల పాటు ఉపాధ్యాయులకు సర్వే విధులను కేటాయించడం ఒంటిపూట బడులను నడపడం సరికాదన్నారు. సర్వే మధ్యాహ్నం పూట నిర్వహించాలని చెప్పడం సరికాదని ఆ సమయంలో అందుబాటులో ప్రజలు ఉండరని తెలిపారు. కుల గణనను అను కూల సమయంలో నిర్వహిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తపస్ ప్రతినిధులు మురళీధర్, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## హత్నూరలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హత్నూర జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**హత్నూర, నవంబరు 3, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాల క్రితం కలిసి చదువుకుని ఎక్కడెక్కడో ఆయా రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రమైన హత్నూరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల తో ఘనంగా జరుపుకున్నారు. 2000-2001 విద్యాసంవత్సరంలో మండల కేంద్రమైన హత్నూరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజులు ఉల్లాసంగా గడిపారు. తమను గుర్తించుకుని కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందని, విద్యార్థులు తరుచూ మాట్లాడుకుంటూ ఉండాలని, తమ ఇండ్లలో జరిగే శుభకార్యక్రమాలకు స్నేహితులను ఆహ్వానించుకుంటూ ఉండాలని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు సూచించారు.

## రోడ్డుకు స్వంత డబ్బులతో మరమ్మత్తు చేయించిన దుబ్బాక ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, నవంబరు 3, ప్రభాతవార్త :**
అధ్వాన్నంగా ఉన్న తిమ్మాపూర్ టూ కొండాపూర్ రోడ్డును తాత్కాలికంగా మట్టి పోయించడం పట్ల కొండాపూర్ ప్రజలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రతి రోజు సిద్దిపేటకు వెళ్లాలంటే రోడ్డు బాగులేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తిమ్మాపూర్ టూ కొండాపూర్ రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దుబ్బాక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్వంత డబ్బులతో రోడ్డుపై ఉన్న గుంతల్లో మట్టిపోయించి రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. దీంతో రోడ్డుపై ప్రయాణికులకు ఇబ్బందులు కాస్తా తగ్గిపోయాయి.



# దేవాలయ భూములకు రక్షణేది?

**ఇనాం భూములపై నకిలీ వారసులు**
**పెళ్లే కాలేదు వారసులేలా వస్తారు?**
**కబంధ హస్తాల్లో పీఠాధిపతుల భూములు**



**కేశంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త** మండలంలో వందల ఎకరాల దేవాలయ భూములున్నాయి. కానీ వీటిని రక్షించడంలో సంబంధిత అధికారులకు తెలుసో లేదో కానీ కొంతమంది నాయకులకు తెలుసని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖాధికారులు మేల్కొని భూములను రక్షించాలని డిమాండ్లు చేస్తున్నారు. భూములకు రక్షణ లేకపోవడంతో కబ్జా చేస్తారా?.. కేశంపేట మండలంలో దేవాలయాల భూమిలే కాదు...అనేక ఆలయాలకు ఉన్న విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పేర్కొంటున్నారు. పట్టా భూముల పక్కనే ఈ భూములను ఉండడం,దేవాలయాల భూములకు రక్షణ లేకపోవడంతో కబ్జాకు గురవుతున్నాయి. విలువైన ఈ భూములకు రక్షణ కల్పించవలసిన పాలక మండళ్లు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. దేవుడి భూములకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అటు అధికారులకే కాకుండా, ప్రజలకు కూడా ఉందని సామాన్య ప్రజలు, బాధితులు చెబుతున్నారు. కొంతమంది పాలకుల వల్లనే ఈ భూములను అన్యా క్రాంతానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కేంద్రంలో శివాలయం నిర్మాణదాత,వనపర్తి సంస్థానం రాజు కు చెందిన సర్వే నెంబర్.. 777,781,784 మరియు కొన్ని (మాఫీ ఇనాం) భూములుగా ఇచ్చారని, అట్టి భూములను కేవలం మఠం మరియు శివాలయానికి కానీ వ్యక్తులకు ఇవ్వలేదని గ్రామ రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారని తెలుస్తుంది. కానీ ఈ భూములపై కొంతమంది కన్ను పడడంతో వారసులం అంటూ చెప్పుకొని, ఆక్రమించుకొని, యధేచ్ఛగా వ్యవసాయం చేస్తూ పంటలేసుకొని బ్రతుకు తున్నారు.. శివాలయానికి ఉన్న 44 ఎకరాల భూములను వారసులమని చెప్పుకుంటున్న కొంత మంది పేరిట స్వాధీనం చేసుకున్నారు. మఠానికి సంబంధించిన భూములు,పూర్వమే అన్యాక్రాంతమైనవి. ముఖ్యంగా ఓ వ్యక్తి (5ఎకరాలు),మరో వ్యక్తి (6ఎకరాలు),విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి (3ఎకరాలు) అలాగే 14 ఎకరాల భూములను ప్లాట్లుగా చేసుకొని విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### సంతానం లేదు..కానీ వారసులమంటున్నారు..

మఠానికి సంబంధించిన బసవయ్య తండ్రి విరుపాక్షయ్య మరియు మల్లయ్యలు మఠాధిపతులుగా ఉన్నారు. వీరు ఇరువురు సన్యాసులు అంటే వీరికి సంతానం లేదు మరియు వారసులు లేరు. కరి బసవయ్య మరణానంతరం కొన్ని సంవత్సరంలో పెద్ద గంగాధరయ్య తండ్రి సిద్దయ్య మరియు చిన్న గంగాధరయ్య తండ్రి బుచ్చప్ప పీఠాధిపతులుగా ఉన్నారు. వీళ్ల వివాహం చేసుకొని వెళ్లిపోవడం జరిగింది. ప్రస్తుతం వీరికి కుమా రులు మాత్రమే మాఠాధిపతులుగా చెప్పుకుంటూ ఆస్తులను హారతి కర్పూరంలా హారించి వేస్తున్నారు. మఠం భూములను ఇద్దరు వ్యక్తులు చట్టవిరుద్ధంగా వ్యవహరించి, సగం సగం చేసుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా భూములను వారి పేరిట పట్టాగా మార్చు కున్నారని తెలుస్తుంది. కొంత మంది దేవాదాయ శాఖ అధికారులు ఎన్ఓసీలు సైతం జారీ చేస్తు న్నారని ప్రచారం సాగుతుంది. దీంతో రెవెన్యూ అధికారులు ఎన్ఓసీల ఆధారంగానే క్రమబద్ధీకరిసు _న్నట్టు తెలుస్తుంది.

### ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మండల కేంద్రంలో ఉన్న శివాలయము మరియు నిర్మామామిడి భూములు అన్నిక్రాంతం కాకుండా,, దేవాలయానికి ఇచ్చిన భూములను తిరిగి ఇవ్వాలని, ప్రభుత్వం కల్పించుకుని భూములు ఇవ్వాలని, దేవుడికి న్యాయం జరిగే వరకు పోరాడతామని హిందూ, సామాజిక,ధార్మిక సంఘాలు, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో న్యాయం జరగకపోతే, మానవ హక్కుల సంఘానికి వెళ్తామని హిందూ ధార్మిక సంఘాలు మండల కేంద్ర ప్రజలు హెచ్చరిస్తున్నారు.



తల్లిదండ్రులతో లెనిన్ రాజ్, స్టాలిన్ రాజ్

## నిరుపేద కుటుంబంలో విరిసిన విద్యా కుసుమాలు

### -సోషల్ వర్కర్ కొడుకుల డాక్టర్లయ్యారు
### -ఉస్మానియా మెడికల్ కళాశాలలో విద్యార్జన

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** నిరుపేద దంపతులు జన్మనిచ్చిన అన్నదమ్ములు పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ విద్యను ఆర్జిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఫీజు రియాంబర్స్‌మెంట్ రాక చదువును అందుకునేందుకు ఖర్చుల కోసం బావురుమంటున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... సంగారెడ్డి జిల్లా చౌటకూ రు మండల పరిధిలోని న్యూ హున్నాపూర్ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, భాగ్యలక్ష్మి దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి గత 30 ఏండ్లుగా సోషల్ వర్కర్‌గా, తల్లి గృహిణిగా కాలం వెళ్లదీస్తున్నారు. కుమార్తెను అత్తారింటికి సాగదోలగా ఇద్దరు కుమారులు నాగిరెడ్డిపల్లి లెనిన్‌రాజు, నాగిరెడ్డిపల్లి స్టాలిన్ రాజులకు ఉన్నత విద్య ఆర్జించేలా చేసేందుకు కష్టాలెన్నో ఎదురైనా చలించకుండా ఇద్దరికి డాక్టర్ విద్యను అందుకునేలా చేసిన కృషి సఫలీకృతం అవుతోంది.

**-ఉస్మానియా వైద్య విద్యలో ఇద్దరూ...**

పెద్ద కుమారుడు లెనిన్ రాజ్ పుల్‌కల్ మండలంలోని బస్వాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసి ప్రభుత్వ ఖర్చులతో కార్పోరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ 2021 నీట్‌లో ఆల్ ఇండియాతో పాటు రాష్ట్రంలో మంచి ర్యాంకును సాధించి ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటును సాధించి ప్రస్తుతం 3వ ఏడాదిలో విద్యను అందుకుంటున్నాడు. రెండవ కుమారుడు స్టాలిన్‌రాజునీట్ ఎంట్రెన్స్‌లో జాతీయ స్థాయిలో 1,02,228 ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 1350 ర్యాంకును సాధించి తను సైతం ఉస్మానియా వైద్య కళాశాలలో సీటును సాధించాడు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రియాంబర్స్ చెల్లించక పోవడంతో ఒకొక్కరికి ఏడాదికి ఫీజులు, ఇతరాత్ర ఖర్చులు 2 లక్షల నుంఇ 4 లక్షల వరకు అవుతోందని, నిరుపేద కుటుంబం అయిన తాము ఖర్చులను భరించుకునే స్థితిలో లేమని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు పల్లెలు పట్టుకొమ్మలు

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** జాతీయ సంస్కృతి సాంప్రదాయాలకు గ్రామీణ ప్రాంతాలు పట్టుకొమ్మలని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి అన్నారు. మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం సామూహిక హనుమాన్ చాలీసా 25వ వారం పారాయణాన్ని భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆధ్యాత్మికతపై ప్రవచించారు. ఐక్యంగా ఉన్న భారత దేశాన్ని విచ్ఛినం చేసేందుకు విదేశీ శక్తులు పొంచి ఉన్నాయని, వాటిని ఆగడాలను తిప్పికొట్టాల్సిన అసవరం ప్రతి భారతీయుడిపై ఉందని గుర్తు చేశారు. వేదం, గోమాత, ఆలయాలను విధ్వంసం చేఆరని ఆందోళన వ్యక్తం చేశారు. పాశ్చత్య సంస్కృతిని పాటించవద్దని హితువు పలికారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు పల్లె ప్రభుకుమార్ గౌడ్, చందాపురం ముకుందం ముదిరాజ్, మాణిక్యం ముదిరాజ్, పుట్టి మోహన్ ముదిరాజ్, చింత కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో పాముల స్వైర విహారం

### -ఆందోళన చెందుతున్న రోగులు

**హత్నూర, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హత్నూరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో పాములు స్వైరవిహారం చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ షఫీ పాము కాటుకు గురికావడాన్ని ప్రజలు ఉదహరిస్తున్నారు. పాము కాటుకు గురైన షఫీని నర్సాపూర్‌కు అక్కడి నుంచి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## క్రషర్ గుంతలో పడి వ్యక్తి మృతి

**కంగ్టి, నవంబర్ 3 ప్రభాతవార్త:** క్రషర్ గుంతలో పడి మృతి చెందిన సంఘటన కంగ్టి మండల పరిధిలోని చాప్టా బి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని ఓ క్రషర్ గుంతలో కంగ్టి మండలానికి చెందిన యువకుడు పడి మృతి చెందాడు. చాప్టా బి గ్రామానికి చెందిన మారుతి(22) కీసర మండలం ఫన్నీ గూడెం సమీపంలోని మెటల్ ఇండస్ట్రీ క్రషర్ లో పని చేస్తున్నాడు. రోజు వారి మాదిరిగా శనివారం విధులకు వెళుతూ క్రషర్ గుంతలో పడి మృతి చెందాడు. అక్కడి పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవాన్ని ఆయన స్వగ్రామం చాప్టా బి గ్రామానికి ఆదివారం తెచ్చారు. అంత్యక్రియలు ఆదివారం చేశారు.

## అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:**
సూపర్‌మార్కెట్‌లో యువతీపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌రోడ్డులోని కృష్ణ మార్ట్‌లో పనిచేసే ఓయువతీ (20)పై మార్ట్‌లో సూపర్‌వైజర్‌గా ఖాజీబషీరుద్దీన్ (35) అతా ్యచారం చేశాడు. అవిషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించగా బాధితురాలు భయపడి ఎవరికి చెప్పకుండా ఉండిపోయింది. ఈఘటన జరిగిన నెలరోజుల తర్వాత యువతీ మార్ట్‌లో కళ్లు తిరిగి పడిపోగా ఆసుపత్రికి తరలించడంతో గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో బాధిత యువతీ తన తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఆశ్రయించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన మార్ట్ సూపర్‌వైజర్ ఖాజా బషీరుద్దీన్ తనపై అత్యాచారం చేసి బెదిరించాడని ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## మాయికోడ్‌లో యజ్ఞ హోమాలు

**మనూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** గ్రామం సుభిక్షంగా ఉండాలని మండలంలోని మాయికోడ్‌లో యజ్ఞహోమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి మాసం మొదటి ఆదివారం గ్రామంలోని ఆలయంలో పుణ్యదంపతులు హోమాలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన మాణెమ్మమోల విరుగొండ దంపతులు హోమ పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో తరుచూ హోమాలు నిర్వహిస్తే గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని గ్రామస్థుల ప్రగాడ నమ్మకం. పూజా కార్యక్రమానికి చేరుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి సభ్యులు భీమన్న, శివరాజ్, సంగమేశ్వర్, రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వాసులకు సిసిఆర్ కమిటీలో చోటు

**సంగారెడ్డి, నవంబరు 3, ప్రభాతవార్త:** కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) రాష్ట్ర కమిటిలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి వాసులకు చోటు దక్కింది. హైద్రాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సిసిఆర్ వర్క్‌షాప్ సమావేశంలో సంగారెడ్డి వాసులు పాల్గొన్నారు.సమావేశంలో రికార్డుల పరిశీలన, హాస్పిటల్స్,విజిలెన్స్ అవేర్‌నెస్‌లపై రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్ వ్యవస్థాపక అధ్యక్షులు మంచి కట్ల అనిల్ కుమార్ సంగారెడ్డికి చెందిన యండి ఆహ్మద్‌కు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, కో-ఆర్డినేటర్‌గా అశోక్‌కుమార్‌లకు నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ఇంచార్జి సోల్కంపల్లి ప్రభు పాల్గొన్నారు.

## గుతంలు పడ్డ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి

### -బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పండరి

**సిర్గాపూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** గుంతలు పడ్డ రోడ్డలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని బిఎస్పీ అసెంబ్లి ఇంచార్జి పండరి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పోచాపూర్ నుంచి ఖాజాపూర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, ఈ రోడ్డుపై ప్రయాణం బారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ చేసిన దప్పిదాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా ఉండాలని, అందుకు రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని పండరి సూచించారు.

### లింగాకర్షక బుట్టలపై రైతులకు అవగాహన

**సిర్గాపూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** తమండల పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో కంగ్టి వాటర్ షెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రైతులకు లింగాకర్షక బుట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది రైతులకు లింగాకర్షక బుట్టలను ఉచితంగా అందచేశారు. ఎకరానికి 10 బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సంస్థ బాద్యులు రైతులకు సూచించారు. బుట్టల ఏర్పాటుతో పురుగులు పంటకు సోకకుండా నివారించవచ్చని,ఫలితంగా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అధికారులు సుధాకర్, శ్వేత, వసుంధర సేవక్, నాందేవ్, రైతులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల

**పాపన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** కోరిక కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారాంగా విరాజిల్లు తున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఆదివారం దుర్గమ్మ నామస్మరణతో మార్మోగింది. ఆదివారం ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు నిర్వహించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకువ జామున మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ఆధ్యాత్మికత ఉట్టి పడేలా సుందరంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న వంగ మహేందర్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి పిఆర్‌టియు అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి ఆదివారం ధర్మపత్నితో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వంగ మహేందర్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు చేసితీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడుపాయల నుంచే తన ఎన్నికల ప్రచారాన్ని అమ్మవారి ఆశీస్సులు అందుకుని ప్రారంభించానన్నారు. ఉపాధ్యాయులకు సేవ చేసే అవకాశం కల్పించేందుతకు తనను శాసన మండలికి పంపాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యా నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, పాపన్నపేట, చిన్నశంకరంపేట, మెదక్, హవేలి ఘనపూర్, మెదక్ అర్బన్ మండలాల అధ్యక్షులు రాజు, హరిబాబు, చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, వీరేశంలు పాల్గొన్నారు.

## చార్జీల పెంపుపై హాస్టల్ విద్యార్థుల హర్షం

**సంగారెడ్డి, నవంబరు 3, ప్రభాతవార్త:** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టల్‌లలో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల వసతి గృహాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం హాస్టల్, సమీకృత బాలుర వసతి గృహాల్లో విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ప్రదర్శన నిర్వహించి మిఠాయిలతో నోటిని తీపి చేసుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర్‌రాజనర్సింహా చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు 2100, బాలురకు కాస్మోటిక్ చార్జీలు 150, 200 వందల రూపాయలు, బాలికలకు 175, 275 రూపాయలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో కంటే 40 శాతం మేర చార్జీలు పెంచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సహాయ సాంఘీక సంక్షేమ అధికారి బి శంకర్, నాల్గో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.



నర్సిరెడ్డిని సన్మానిస్తున్న యాదిలాల్, పార్టీ సీనియర్ నేతలు

## టీటీడీ సభ్యుడికి తెలుగుతమ్ముళ్ల అభినందనలు

**ఆమనగల్లు, నవంబర్03,ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి నియామకం పట్ల కల్వకుర్తి టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్, కల్వకుర్తి నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ అండేకర్ యాదిలాల్ ఆధ్వర్యంలో నర్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలుసుకుని శాలువాతో సత్కరించి అభినందించారు. టీడీపీకి నర్సిరెడ్డి చేస్తున్న సేవలకు సరైన గుర్తింపు లభించిందని యాదిలాల్ కొనియాడారు. టీటీడీ పాలకమండలీలో తెలంగాణ ప్రాంతానికి సముచిత స్థానం కల్పించినందుకు గాను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు యాదిలాల్ అన్నారు. నర్సిరెడ్డిని కలుసుకున్న వారిలో టీడీపీ వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి కండె సత్యం, సీనియర్ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కోశాధికారి అర్థం నరసింహ, గాజుల పద్మనాభం, ఎస్టీ పంచాక్షరి తదితరులు ఉన్నారు.

## ధాన్యాన్ని కల్లాలోనే అరబెట్టుకోవాలి : ఎస్ఐ

**పుల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** రైతులు వర్షాకాలంలో పండించుకున్న ధాన్యాన్ని కల్లాలోనే అరబెట్టుకోవాలని, రోడ్లపై ఆరబెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రైతులకు సూచించారు. రోడ్లపై పంట ధాన్యాన్ని ఆరబెట్టుకుంటుండంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టుకున్న ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగిన 4 నిండు ప్రాణాలు గాల్లో కలిసిన విషయాన్ని రైతులు గమనించి ప్రమాదాలకు ఆస్కారం రాకుండా దాన్యాన్ని కల్లాలోనే ఎండుబెట్టుకోవాలని సూచించారు.

## తగ్గింపు ధరలకు అద్దెకు ఆర్టీసి బస్సులు

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** దూర ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలు (పెళ్లిళ్లు) వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉండే ఆర్టీసి బస్సులను తక్కువ ఖర్చులతో వినియోగించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బంపర్ ఆఫర్ ప్రకటించింది. పెళ్లిళ్లకు, శుభాకార్యాలకు, విహార యాత్రలకు ఆర్టీసి బస్సులను అద్దెకు తీసుకునే వారికి అద్దె చార్జీలు భారీగా తగ్గించినట్లు డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. గతంతో పోల్చితే కిలో మీటరుకు పల్లె వెలుగు బస్సులపై 11 రూపాయలు, ఎక్స్‌ప్రెస్ బస్సులపై 7 రూపాయలు, డిలక్స్ బస్సులపై 8 రూపాయలు, సూపర్ లగ్జరీ బస్సులపై 6 రూపాయలను తగ్గించినట్లు పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు శబరిమలకు యాత్రకు అద్దె బస్సులు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల విహార యాత్రలకు ఆర్టీసి బస్సులను వాడుకోవాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు 10 శాతం ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పూర్తి వివరాలకు డిపో మేనేజర్ 9959226269, అసిస్టెంట్ మేనేజర్ 9494093486, బుకింగ్ ఇంచార్జి 9849889912లను సంప్రదించాలని సూచించారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షిత ప్రయాణం అని మేనేజర్ గుర్తు చేశారు.

## ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు

**రామచంద్రాపురం, నవంబరు 3, ప్రభాతవార్త:** అక్టోబరు 28న ప్రారంభమైన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ప్రతి సంవత్సరం సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జన్మదినమైన వారంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటూ వస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబబి రాజా, వై శ్రీనివాస్‌రావులు తెలిపారు. రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్‌లో ప్రతి అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాలల అద్యాపకులు, బిహెచ్ఈఎల్ అధికారులు, విద్యార్థులు పాల్గనగా విద్యార్థులకు ఉపన్యాసాలు, నినాదం, వ్యాసం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు

**పుల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం డిసిసిబి డైరెక్టర్ పల్లె సరోజ సంజీవయ్య, చౌటకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్‌లు ప్రారంభించారు. ఉమ్మడి పుల్‌కల్ మండల పరిధిలోని గొంగ్లూరు, చక్రియాల్‌లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సరోజ సంజీవయ్య, నత్తి దశరథ్‌లు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, సొసైటీ సీఈఓ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సభ్యులు తుంగే పండరి, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు చిన్నరోళ్లపాటి రాజశేఖర్, జోగిపేట ఎంఎంసి మాజీ వైస్ చైర్మన్ గొల్ల రాములు, నాయకులు మల్లారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భానూరి లక్ష్మణ్, ఉప్పరి దేవదాస్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఐపిఎస్ డాక్టర్ రవీందర్



స్వామి వారిని దర్శించుకుంటున్న ఐపిఎస్ డా॥రవీందర్

**కొమురవెల్లి, నవంబరు 3, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం ఐపిఎస్ అధికారి డాక్టర్ రవీందర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుమారుని వివాహ పత్రిక స్వామి వారి పాదాల చెంత సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**కొమురవెల్లి, నవంబరు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మల్లన్న ఆలయ ఉద్యోగులు, యువకులు ఆదివారం అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దామని నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రతిజ్ఞన చేశారు. ప్రతి పౌరుడు అవినీతి వ్యతిరేక విధానానికి మద్దుతు ఇవ్వలని నెహ్రూ యువ కేంద్రం ఎక్స్ వాలంటీర్ కటకం అమరేందర్ అన్నారు. అవినీతి లేని సమాజ స్థాపనకు అందరం ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**గుమ్మడిదల, నవంబర్ 3 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం వినియోగదారుల దినోత్సవం మండల వినియోగదారులతో, రైతులతో సదస్సు నిర్వహించారు. గుమ్మడిదల ఏడీఈ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం దిశగా విద్యుత్ సిబ్బందికి, వినియోగదారులకు మధ్య ఎలాంటి సమస్య తలెత్తకుండా వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. గుమ్మడిదల ఏఈ రవీందర్, ఏఈ వెంకటేశ్వర్లు, రైతులు, వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.